భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు పూర్తయేటప్పటికి అంటే 2022 నాటికి అందరికీ ఇల్లు అనే ధ్యేయాన్ని పూర్తిచేయాలని గౌరవనీయ ప్రధానమంత్రి సంకల్పించారు. ఈ లక్ష్యసాధన కోసం కేంద్రప్రభుత్వం "2022 నాటికి అందరికీ ఇల్లు" అనే సమగ్ర పథకాన్ని ప్రకటించింది.

అందరికీ ఇల్లు(HFA)(Housing for All)అనే పథకాన్ని సాధికారికమైన అనుమతితో కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టింది.

ఈ క్రింది కార్యక్రమాల ద్వారా పట్టణాల్లో నివసించే పేదలు, మురికి వాడల్లోని వారికి నివాస అవసరాన్ని తీర్చడం ఈ లక్ష్యం యొక్క ముఖ్య ఉద్దేశం.

- భూమిని వనరుగా ఉపయోగించి ప్రైవేటు గృహనిర్మాణదారుల భాగస్వామ్యంతో మురికి వాడలలో నివసించే వారికి పునరావాసం కల్పించడం.
- అప్పు అనుసంధానిత సబ్సిడీతో బలహీన వర్గాలకు అందుబాటు ధరలో గృహ నిర్మాణం చేయడం.
- ప్రభుత్వ & ప్రైవేటు రంగాల భాగస్వామ్యంతో అందుబాటు ధరలో గృహనిర్మాణం.
- లబ్ధిదారులకు రాయితీతో కూడిన స్వతంత్ర గృహనిర్మాణం.

**1. పరిధి:**

1.1 "అందరికీ ఇల్లు" పథకాన్ని 2015-2022 నుంచి పట్టణ ప్రాంతాల్లో అమలు చేస్తారు. ఈ పథకం ద్వారా రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాల్లో అర్హమైన కుటుంబాలు / లబ్ధిదారులకు పథక అమలు సంస్థల ద్వారా కేంద్ర సహకారం లభిస్తుంది.

1.2 దీనిని కేంద్ర ప్రాయోజిత పథకం (CSS) క్రింద అమలు చేస్తారు. దీనిలో క్రెడిట్ అనుసంధానిత సబ్సిడీ ఉండదు, దీనిని కేంద్రరంగ పథకం ద్వారా అమలు చేస్తారు.

1.3 లబ్ధి పొందే కుటుంబంలో భర్త, భార్య, అవివాహితులైన కుమారులు మరియు / లేదా అవివాహితులైన కుమార్తెలు ఉండవచ్చును. లబ్ధిపొందే కుటుంబానికి అతడి / ఆమె పేరుమీద గాని, అతడి / ఆమె కుటుంబంలోని సభ్యులెవరి పేరు మీదగాని భారతదేశంలోని ఏ ప్రాంతంలోను పక్కా ఇల్లు ఉండకూడదు. అప్పుడే ఈ పథకం ద్వారా కేంద్ర సహాయం అందుకొనే అర్హత కలిగి ఉంటారు.

1.4 రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలు తమ విచక్షణ ప్రకారం ఈ పథకం క్రింద ప్రయోజనం పొందే అర్హత పొందడానికి లబ్ధిదారులు ఆ పట్టణ ప్రాంతంలో ఎంతకాలం నుంచి నివసిస్తూ ఉండాలో అనే దానిని నిర్ణయించవచ్చు.

1.5 17.06.2015 తేదీ నుంచి 31.03.2022 తేదీ వరకు ఈ పథకంలో పొందుపరచిన అన్ని అంశాలతో సహా అమలులో ఉంటుంది.

**2. వర్తింపు మరియు కాలవ్యవధి**

2.1 క్లాస్ I గా గుర్తించిన 500 నగరాలపై దృష్టి కేంద్రీకరించి 2011 జనాభా లెక్కల ప్రకారం శాసన విహితమైన 4041 పట్టణాలన్నిటికీ మూడు దశలలో ఈ పథకాన్ని వర్తింప జేయడం జరుగుతుంది.

- I దశ (ఏప్రిల్ 2015 - మార్చి 2017) లో రాష్ట్రాలు /కేంద్రపాలిత ప్రాంతాల సమ్మతి మేరకు 100 నగరాలను ఎంపిక చేసి, పథకాన్ని వర్తింపజేస్తారు.
- II దశ (ఏప్రిల్ 2017 - మార్చి 2019) లో అదనంగా 200 నగరాలకు వర్తింపజేస్తారు.
- III దశ (ఏప్రిల్ 2019 - మార్చి 2022) లో మిగిలిన నగరాలకు వర్తింపజేస్తారు.

అయితే రాష్ట్రాలు /కేంద్రపాలిత ప్రాంతాలు గనుక వనరులు ఉన్నాయని చెప్పినట్లయితే ముందు దశలలోనే అదనంగా మరికొన్ని నగరాలకు ఈ పథకాన్ని వర్తింపజేసే అవకాశం మంత్రిత్వ శాఖకు ఉంది.
అయితే రాష్ట్రాలు / కేంద్ర పాలిత ప్రాంతాలు ఈ పథకంలో శాసన విహిత పట్టణంలోని నోటిఫై చేసిన ప్రణాళికా ప్రాంతాలకు వాటి చుట్టూ పురపాలక ప్రాంతానికి ఈ పథకాన్ని వర్తింపజేసే వెసులుబాటు ఉంది.

2.2 ఈ పథకం ద్వారా 30 చదరపు మీటర్ల కార్పెట్ ఏరియా మించని కనీస వసతులతో కూడిన, ఇళ్ళ నిర్మాణానికి ఈ పథకం సహాయం చేస్తుంది. అయితే రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలు, మంత్రిత్వ శాఖను సంప్రదించి, కేంద్రాన్ని అదనపు ఆర్థిక సహాయం కోరకుండా ఇళ్ళ పరిమాణాన్ని, వసతులను తమకు అనుకూలంగా రాష్ట్రస్థాయిలో నిర్ణయించుకోవచ్చు.

మురికి వాడల పునరాభివృద్ధి ప్రాజెక్టులు మరియు అందుబాటు ధరలో నిర్మాణ ప్రాజెక్టులు వంటి వాటి భాగస్వామ్యంలో కనీస వసతులైన నీరు, పారిశుధ్యం, మురుగునీటి పారుదల, రోడ్లు, విద్యుత్తు మొ။నవి ఉండడం తప్పనిసరి. క్రెడిట్ అనుసంధానిత వడ్డీ సబ్సిడీ మరియు లబ్ధిదారులు చేసుకొనే నిర్మాణాలలో కూడా ఈ మౌలిక పౌర సేవలు ఉండేలా యుఎల్‌బి( ULB) లు చూడాలి.

## 3. అమలు చేసే పద్ధతి:

ఈ పథకాన్ని లబ్ధిదారులకు, యుఎల్‌బిలకు, రాష్ట్ర ప్రభుత్వాలకు  ఎంపిక చేసుకొనే నాలుగు అవకాశాలు ఇస్తూ అమలు చేస్తారు. అవి:

| "ఇన్‌సితు" (Insitu) మురికివాడల పునరాభివృద్ధి | భాగస్వామ్యంతో అందుబాటు ధరలో గృహనిర్మాణం | క్రెడిట్ అనుసంధానిత సబ్సిడీ ద్వారా అందుబాటు ధరలో గృహ నిర్మాణం | లబ్ధిదారు నిర్మించుకొనే స్వతంత్ర గృహ నిర్మాణానికి రాయితీ |
|---|---|---|---|
| - భూమిని వనరుగా వాడుతూ<br>- ప్రయివేటు భాగస్వామ్యంతో<br>- అదనంగా అవసరమైతే ప్రాజెక్టులకు ఎఫ్ఎస్ఐ / టిడిఆర్ /ఎఫ్ఎఆర్<br>- ఆర్థిక నిర్భరత కలిగించడానికి | - ప్రైవేటు లేదా ప్రభుత్వరంగం పాక్షికప్రభుత్వ ఏజెన్సీలతో సహా<br>- నిర్మించిన గృహాలలో 35% ఇడబ్ల్యుఎస్ రకానికి చెందినవైతే అందుబాటు ధరలో గృహ నిర్మాణానికి కేంద్ర సహాయం | కొత్త ఇ డబ్ల్యుఎస్ మరియు ఎల్‌ఐజిలకు వడ్డీలో ప్రభుత్వ ఆర్థిక సహాయం లేదా గృహాన్ని అభివృద్ధి చేయుటకొరకు<br>- ఇడబ్ల్యుఎస్: వార్షిక కుటుంబ ఆదాయం రూ. 3 లక్షలు వరకు మరియు గృహ పరిమాణం 30 చదరపుమీటర్లు మించకుండా<br>-ఎల్‌ఐజి: వార్షిక కుటుంబ ఆదాయం రూ. 3-6 లక్షల మధ్య మరియు ఇంటి పరిమాణం  60 చదరపుమీటర్లు మించకుండా | - ఇడబ్ల్యుఎస్ తరగతిలో స్వతంత్రమైన ఇల్లు కావాలనుకునే వ్యక్తులకు<br>- రాష్ట్రం ఇటువంటి లబ్ధిదారుల కోసం ప్రత్యేక ప్రాజెక్టును తయారు చేయాలి.<br>-ఒంటరిగా ఉన్న / చీలిపోయిన లబ్ధిదారులకు వర్తించదు. |

## 4.క్రెడిట్ అనుసంధానిత సబ్సిడీ పథకం:

పట్టణ పేదల గృహవసతి అవసరాలు తీర్చడానికి సంస్థాగత రుణాలను విస్తరించే దిశగా ఈ పథకం ద్వారా క్రెడిట్ అనుసంధానిత రాయితీ అంశాన్ని డిమాండు ఆధారంగా అమలు చేయడం జరుగుతుంది. అర్హులైన పట్టణ పేదలకు(ఇడబ్ల్యుఎస్ / ఎల్‌ఐజి) గృహ కొనుగోలు, గృహ నిర్మాణాలకు, గృహరుణాలపై క్రెడిట్ అనుసంధానిత సబ్సిడీ లభిస్తుంది.

4.1 ఆర్థికంగా బలహీన వర్గాలు(ఇడబ్ల్యుఎస్) మరియు తక్కువ ఆదాయ వర్గాలు(ఎల్‌ఐజి) బ్యాంకులు, గృహ నిర్మాణ రుణాలు ఇచ్చే కంపెనీలు మరియు ఇటువంటి ఇతర సంస్థలలో గృహరుణం పొందాలనుకొంటే 6.5% వడ్డీ సబ్సిడీని 15 ఏళ్ళకు లేదా రుణ వ్యవధి ఏది తక్కువైతే అంతవరకు పొందడానికి అర్హత ఉంది. వడ్డీ సబ్సిడీ నికర వర్తమాన విలువ(ఎన్‌పివి)ని 9% తగ్గింపు రేటుతో లెక్కిస్తారు.

4.2 క్రెడిట్ అనుసంధానిత సబ్సిడీని రూ. 6 లక్షలులోపు రుణాలు మరియు అదనంగా రూ.6 లక్షలు దాటిన రుణాలు ఉండే, వాటికి సబ్సిడీనిలేని రేటును నిర్ణయిస్తారు. వడ్డీ సబ్సిడీని వెంటనే లబ్ధిదారుల రుణఖాతాకు రుణాలిచ్చే సంస్థల ద్వారా క్రెడిట్ చేసేస్తారు. తద్వారా వారికి గృహనిర్మాణ రుణం మరియు నెలవారీ సమానమైన వాయిదాల మొత్తం (EMI) తగ్గుతుంది.

4.3 క్రెడిట్ అనుసంధానిత సబ్సిడీని కొత్త నిర్మాణాలకు మరియు ప్రస్తుతం ఉన్న ఇంటిలో అదనంగా గదులు, వంట గదులు, మరుగుదొడ్లు మొ॥నవి నిర్మించడానికి గృహవిస్తరణ నిర్మాణానికి ఇస్తారు.

ఈ పథకం ద్వారా నిర్మించే గృహాలకు ఆర్థికంగా బలహీన వర్గాలు(ఇడబ్ల్యుఎస్) ఐతే 30 చదరపు మీటర్లు, తక్కువ ఆదాయ వర్గాలు(ఎల్‌ఐజి) ఐతే 60 చదరపు మీటర్లు, మించకుండా కార్పెట్ ఏరియా ఉండాలి. అప్పుడే క్రెడిట్ అనుసంధానిత సబ్సిడీ లభిస్తుంది. లబ్ధిదారు, అతడు / ఆమె ఇంకా పెద్దస్థలంలో ఇల్లు కట్టుకోవచ్చు కానీ, వడ్డీ ఆర్థిక సహాయం మాత్రం మొదటి 6 లక్షల రూ.లకు మాత్రమే లభిస్తుంది.

**ధరఖాస్తు**

| | |
|---|---|
| దరాఖాస్తు / రుణ ఖాతా నెం | |
| దరఖాస్తు మూలం(నేరుగా / యుఎల్‌బిలు / నిర్దేశిత ఏజెన్సీ / ఇతరులు) | |
| యుఎల్‌బి పేరు / నిర్దేశిత ఏజెన్సీ / ఇతరులు | |

**ప్రధానమంత్రి ఆవాసయోజన ద్వారా**

**గృహ రుణం పొందడానికి దరఖాస్తు**

| దరఖాస్తుదారు<br>ఫోటో<br>సంతకం లేదా<br>వేలిముద్ర | సహదరఖాస్తుదారు<br>ఫోటో<br>సంతకం లేదా<br>వేలిముద్ర |
|---|---|

శాఖాధికారి

బ్యాంకు

-----------

నేను / మేము ఫ్లాట్ కొనటానికి / ఇల్లు కొనడానికి / ఇంటి నిర్మాణం / ఇంటి విస్తరణ నిమిత్తం

రూ.------------ రుణం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను / ము. నా / మా వివరాలు క్రింద ఇచ్చాను / ము

**ఎ. వ్యక్తిగత వివరాలు** **ధరఖాస్తుదారు** **సహధరఖాస్తుదారు**

| | | | |
|---|---|---|---|
| 1. | పేరు(విడి అక్షరాలలో) | ఇంటిపేరు పేరు | ఇంటిపేరు పేరు |
| 2. | తండ్రి / భర్తపేరు | | |
| 3. | తల్లి ఇంటిపేరు | | |
| 4. | దరఖాస్తుదారుకి సహ దరఖాస్తు దారుకి ఉన్న బంధుత్వం | | XXXXXX |
| 5. | వయస్సు & పుట్టినతేదీ | సం॥ తేదీ/నెల/సంవత్సరం | సం॥ తేదీ/నెల/సంవత్సరం |
| 6. | లింగం | పురుషుడు / స్త్రీ / నపుంసకులు | పురుషుడు / స్త్రీ / నపుంసకులు |
| 7. | వర్గం | ఎస్ సి / ఎస్ టి / ఒబిసి / సాధారణ / మైనారిటీ / పిడబ్ల్యూడి / పారిశుధ్యకార్మికులు / ఇతరులు | ఎస్ సి / ఎస్ టి / ఒబిసి / సాధారణ / మైనారిటీ / పిడబ్ల్యూడి / పారిశుధ్యకార్మికులు / ఇతరులు |
| 8. | మతం | | |
| 9. | వివాహహోదా | వివాహితులు / అవివాహితులు / ఇతరులు | వివాహితులు / అవివాహితులు / ఇతరులు |
| 10. | ఆధారపడిన వారి సంఖ్య(ఇంటిలో సభ్యులు) | పిల్లలు ఇతరులు | |
| 11. | విశిష్ట గుర్తింపు సంఖ్య (ఏదైనా) | పాన్ కార్డు / ఆధార్ నెం / ఓటరుకార్డు/ డ్రైవింగ్ లైసెన్సు / ఎంఎన్ ఆర్ఇజిఎనెం./ ఇతర నెంబరు ఏదైనా లేదా లబ్ధిదారు స్వంతజిల్లారెవిన్యూ అధికారి నుంచి ఇంటి సొంతదారుగా ధ్రువపత్రం. | పాన్ కార్డు / ఆధార్ నెం / ఓటరుకార్డు/ డ్రైవింగ్ లైసెన్సు / ఎంఎన్ ఆర్ఇజిఎనెం./ ఇతర నెంబరు ఏదైనా లేదా లబ్ధిదారు స్వంతజిల్లారెవిన్యూ అధికారి నుంచి ఇంటి సొంతదారుగా ధ్రువపత్రం. |
| 12. | జాతీయత & గుర్తింపు రుజువు | | |
| 13. | ఉద్యోగి శ్రేణి | వేతనం / స్వయం ఉపాధి / ఇతరములు | వేతనం / స్వయం ఉపాధి / ఇతరములు |
| 14. | చిరునామా పిన్‌కోడ్‌తో సహా ఎ) ప్రస్తుత చిరునామా బి) శాశ్వత చిరునామా సి) నివాస ధ్రువపత్రం | | |
| 15. | టెలిఫోన్ నెం & మొబైల్ నెం. | | |
| 16. | పైచిరునామాలో ఎంత కాలం ఉన్నారు. | | |
| 17. | విద్య / వృత్తి అర్హతలు | నాన్ మెట్రిక్యులేట్ / మెట్రిక్యులేషన్ / అండర్ గ్రాడ్యుయేట్ / గ్రాడ్యుయేట్ / ఇతరము. | నాన్ మెట్రిక్యులేట్ / మెట్రిక్యులేషన్ / అండర్ గ్రాడ్యుయేట్ / గ్రాడ్యుయేట్ / ఇతరము. |
| 18. | కుటుంబ వార్షిక ఆదాయం(రూ.లలో) | | |
| 19. | ఆదాయం | రుజువు మూలం | రుజువు మూలం |
| 20. | కుటుంబ ఆదాయశ్రేణి | ఇడబ్ల్యుఎస్ / ఎల్ఐజి | |
| 21. | ప్రస్తుతరుణం వివరాలు (ఉంటే) | రుణం1 రుణం2 రుణం3 రుణం4 | |
| 22. | రకం మరియు పరిమాణం | ఇల్లు / ఫ్లాట్ / ఇతరము కార్పెట్‌ఏరియా<30చ.మీ./<60చ.మీ./ఇతరము | |
| 23. | ప్రస్తుతమున్న ఇంటి యాజమాన్యం వివరాలు | స్వంతం అద్దె వారసత్వంగా వచ్చినది / ఇతర విధంగా | |
| 24. | ఆస్తి చిరునామా, పిన్‌కోడ్ | | |

**బి. ఉద్యోగ వివరాలు**

| | | | |
|---|---|---|---|
| 1. | వివరాలు | స్వయం ఉపాధి / నెలవారీ వేతనం / దినసరి వేతనం / కార్మికులు / ఇతరులు. | స్వయం ఉపాధి / నెలవారీ వేతనం / దినసరి వేతనం/ కార్మికులు / ఇతరులు. |
| 2. | యజమాని పేరు / చేసే వ్యాపారం / వృత్తి స్వభావం | | |
| 3. | యజమాని / వ్యాపారం / వృత్తి (చిరునామా & మరియు టెలిఫోన్ నెంబరు) | | |
| 4. | ఒకవేళ ఉద్యోగి అయితే హోదా, ఉద్యోగి సంఖ్య | | |
| 5. | ప్రస్తుతంవున్న ఉపాధి / వ్యాపారం/ వృత్తి ఎంత కాలం నుంచి చేస్తున్నారు | | |
| 6. | సర్వీసు కాలపరిధి / పదవీ విరమణ తేదీ (పదవీ విరమణ చేసినట్లయితే) | తేదీ / నెల / సంవత్సరం | తేదీ / నెల / సంవత్సరం |

**సి. కుటుంబం ఆదాయ వివరం**

| | | | |
|---|---|---|---|
| 1. | స్థూలవేతనం / నెలవారీ వేతనం / (వేతనం పత్రం/ఐటిరిటర్న్ ఫారమ్ నెం 16) | | |
| 2. | మినహాయింపులు ఆదాయపన్ను<br>వృత్తి పన్ను<br>భవిష్యనిధి<br>బీమా కిస్తీ | | |
| 3. | ఇతర మినహాయింపులు, రుణ వాయిదాల సహా | | |
| 4. | నికరాదాయం / నెలవారీ వేతనం | | |
| 5. | ఇతర ఆదాయం ఉంటే | | |

**డి. బ్యాంకు ఖాతాల వివరాలు**

| | | | |
|---|---|---|---|
| 1. | బ్యాంకు / శాఖ పేరు | | |
| 2. | ఖాతా సంఖ్య/లు (గత ఆరునెలల ఖాతా వివరాలు జత చేయాలి. | | |
| 3. | ఎప్పటి నుంచి | | |

**ఇ. కొనబోయే / నిర్మించబోయే ఆస్తి వివరాలు / ఇతర ఆస్తి వివరాలు 2011 జనాభా లెక్కల ప్రకారం 1వ తరగతికి చెందిన 500 నగరాలకు ప్రాముఖ్యమిస్తూ, 4041 స్టాట్యుటరీ పట్టణాలకు వర్తిస్తుంది.**

| | | |
|---|---|---|
| 1. | స్థలం / ఫ్లాట్ / ఇల్లు చిరునామా, పిన్‌కోడ్ | |
| 2. | అమ్మినవారు / బిల్డర్ / గృహ నిర్మాణ సొసైటీ / గృహ నిర్మాణ బోర్డు / గృహ నిర్మాణాభివృద్ధి సంస్థ పేర్లు మరియు చిరునామా | |
| 3. | ఇల్లు / స్థలం / ఫ్లాట్ / ఇతరం వైశ్యాలం (ఫ్లాట్ ఐతే బిల్టప్ ఏరియా, కార్పెట్ ఏరియా, ఇల్లు ఐతే స్థలం మరియు బిల్ట్అప్ ఏరియా) | స్థలం వైశాల్యం (చ.మీ) ______<br>బిల్టప్ ఏరియా (చ.మీ) ______<br>కార్పెట్ ఏరియా (చ.మీ)______ |
| 4. | ఒకవేళ లీజుకి తీసుకున్న ఆస్తి అయితే చెల్లుబాటులో ఉండాలి. | సంవత్సరాలు:______ |
| 5. | లీజుకాలం | |
| 6. | మరొకరి దగ్గర్నించి కొన్నది ఐతే ఫ్లాట్ / ఇంటి వయస్సు సం॥లలో | |
| 7. | ప్రాంతం కోడ్ | ఇది 2011 జనాభా లెక్కల్లో ఉన్న 4041 స్టాట్యుటరీ పట్టణాలను బట్టి ఇవ్వాలి |
| 8. | రుణం దేనికోసం | ఎ) కొత్తయూనిట్ బి) కొత్తయూనిట్ నిర్మాణం సి) ఇప్పటికే ఉన్న యూనిట్ డి) ఉన్న యూనిట్‌ని విస్తరించడం<br>ఇ) మరమ్మత్తులు / నవీకరణ ఎఫ్) సబ్సిడీలేని ఇతర రకం |

### ఎఫ్. రుణం వివరాలు; ఫ్లాట్ / ఇల్లు కొనడం / ఇంటి నిర్మాణం / విస్తరణ / ఇంటినవీకరణ

| | | | | |
|---|---|---|---|---|
| 1. | నిధుల ఉపయోగ వివరాల అంచనా | మొత్తం రూ. | నిధుల వనరుల అంచనా | మొత్తం(రూ) |
| 2. | కొనుగోలుకు / నిర్మాణం / మరమ్మత్తులు / నవీకరణ / విస్తరణకు / అయ్యే ఖర్చు | | అడిగిన రుణం | |
| 3. | రిజిస్ట్రేషను ఫీజు | | బ్యాంకులో పొదుపు చేసినది | |
| 4. | స్టాంపు రుసుం | | పెట్టుబడులు నగదుగా మార్చుకోగలిగినవి | |
| 5. | ఇతర ఖర్చులు | | ఇప్పటికే ఖర్చుపెట్టిన మొత్తం | |
| 6. | అనుకోని ఖర్చులు | | బంధువుల దగ్గర తీసుకున్న రుణం | |
| 7. | బీమా | | (ఉంటే) ఇతరవనరులు | |
| 8. | మొత్తం | | మొత్తం | |

| | | |
|---|---|---|
| 9. | వడ్డీ చెల్లింపుకు ఎంపిక | స్థిర రేటు ప్రకారం / చలనరేటు ప్రకారం |
| 10. | తిరిగి చెల్లించే పద్ధతి | ఇసిఎస్ / ఎస్ఐ / పిడిసి / ఎన్ఇసిఎస్/ నగదు |
| 11. | సంవత్సరాల సంఖ్య | 10/15/20/25 |
| 12. | ప్రస్తుతం ఉన్న రుణాలు / అప్పులు | |
| 13. | స్వంత ఆస్తి | |

### జి. పరిచయస్థులు

| పేరు, చిరునామా & సంప్రదించడానికి ఫోను నెంబర్లు | బంధుత్వం / సంబంధం |
|---|---|
| 1. | |
| 2. | |

### ప్రకటన

పైన చెప్పిన, అనుబంధంలో చెప్పిన సమాచారం నిజమైనది, ఖచ్చితమైనది, అన్ని విధాలుగా సంపూర్ణంగా తాజా సమాచారమని నేను / మేము ధ్రువీకరిస్తున్నాను / ము. నేను / మేము ఏ సమాచారాన్ని దాయలేదు. నేను / మేము ఇచ్చిన సమాచారం అసత్యమని బ్యాంకువారి తనిఖీలో తేలితే బ్యాంకు తనకు ఉచితమని తోచిన రీతిలో చర్య తీసుకొనవచ్చు. పైన తెలిపిన సమాచారం ఆధారంగా నా / మా రుణ సబ్సిడీని నాకు / మాకు బ్యాంకు ఇస్తుందని నాకు / మాకు తెలుసు. నేను / మేము రుణ దరఖాస్తుతో పాటు ఇచ్చిన ఆర్థిక వివరాల ప్రతులు, బ్యాంకు స్టేట్‌మెంట్లు, టైటిల్ / లీగల్ పత్రాలు మొ॥ ట్రూ కాపీలని తెలియజేస్తున్నాను / ము. ఈ విషయం గురించి మరెక్కడి నుంచైనా బ్యాంకు సమాచారం కోరవచ్చునని నేను / మేము అంగీకరిస్తున్నాను / ము. నేను / మేము ఎంపిక చేసుకున్న గృహరుణ పద్ధతికి సంబధించిన ముఖ్యమైన షరతులు , నిబంధనలు చదివానని / మని అవగాహన చేసుకున్నానని / మని వాటికి సమ్మతిస్తున్నా / మని తెలియజేస్తున్నాను / ము. నా / మాకు మంజూరు చేసే గృహరుణ సౌకర్యం / సౌకర్యాలకు సంబంధించిన షరతులు, నిబంధనలకు కట్టుబడి ఉంటాను / ము. నా / మా గృహరుణ ఖాతా నుంచి ప్రాసెసింగ్ ఫీజు కాకుండా మిగిలిన వర్తించే ఫీజులు, ఛార్జీలు, వడ్డీ మొ॥నవి బ్యాంకు డెబిట్ చేయడానికి అనుమతిస్తున్నాము. బ్యాంకు తన నిర్ణయాధికారం మేరకు ఏ కార్యక్రమాలనైనా మూడోపార్టీకి(థర్డ్‌పార్టీకి) అప్పగించే హక్కును కలిగి ఉండడానికి నేను / మేము అంగీకరిస్తున్నాను / ము. నా / మా నుంచి ఎటువంటి నిర్దిష్ట అనుమతి, అధికారం పొందకుండా, మద్దతు సేవల కోసం బ్యాంకు నా / మా బ్యాంకు ఖాతా వివరాలను మూడోపార్టీకి(థర్డ్‌పార్టీకి) ఇవ్వడానికి హక్కు కలిగి ఉంటుందని తెలుసునని తెలియచేస్తున్నాను / ము. మా రుణ వివరాలను / పున: చెల్లింపు చరిత్రను బ్యాంకు ఇతర బ్యాంకు శాఖలకు / బ్యాంకులకు / ఆర్థిక సంస్థలకు / ఆర్‌బిఐ / సిబిల్ / క్రెడిట్ బ్యూరో / ఏజెన్సీలు / శాసన విహిత సంఘాలకు కొంతమేరకు గాని, పూర్తిగా గాని ఇవ్వవచ్చునని అంగీకరిస్తున్నాను / ము. బ్యాంకు / లేదా దాని ఏజెంటులను ఈ సమాచారం వాడుకున్నందుకు బాధ్యులుగా చేయనని / మని హామీ ఇస్తున్నాను / ము.

ప్రదేశం సంతకం1 సంతకం2

**సాక్షి వర్తించేటట్లయితే:**

________________ కొడుకు / కూతురు / భార్య అయిన నేను ________________ లో

ఈ దరఖాస్తులోని విషయాలను నాకు చదివి వినిపించి, వివరించడం జరిగిందని మరియు అదంతా నాకు అర్థమైందని తెలియజేస్తున్నాను

సాక్షి పేరు__________ సంతకం__________

చిరునామా

### స్వీకార రశీదు

రుణదరఖాస్తు నెం.__________తేదీ / నెల / సంవత్సరం నాడు అందింది.

పూర్తి డాక్యుమెంట్ సెట్ అందిన తేదీ / నెల / సంవత్సరం.

గృహ రుణానికి, సంస్థ ఎటువంటి ప్రాసెసింగ్ రుసుము తీసుకోదు. పూర్తిచేసిన దరఖాస్తు, సంబంధిత జతచేసిన పత్రాలతో సహా అందజేసిన 15 రోజులలోగా అనుమతి / తిరస్కరణ నోటిఫికేషన్‌ను అందజేయడం జరుగుతుంది.

స్థలం బ్యాంకు అధికారి సంతకం ముద్ర

తేదీ

సవరించిన స్వయంప్రకటన – ఇడబ్ల్యుఎస్ / ఎల్ఐజి ఆదాయధ్రువీకరణ

(పన్ను విధించే పరిమితికి తక్కువగా ఉన్న యూనిట్ అయితేనే)

శ్రీ________________________గారి కుమార్తె / కొడుకు అయిన నేను________________________________________

________________________వయస్సు________________________సంవత్సరాలు, నివాసం________________________

నేను కింది విధంగా తెలియజేస్తున్నాను

1. నేను ప్రధానమంత్రి ఆవాస్ యోజన క్రెడిట్ అనుసంధానిత సబ్సిడీ పథకంలో ఇడబ్ల్యుఎస్ / ఎల్ఐజి గృహరుణం కోసం దరఖాస్తు చేసుకున్నాను.

2. నా కుటుంబ వార్షిక ఆదాయం అన్ని రకాలుగా రూ__________(రూపాయలు__________మాత్రం).

3. ఏ దశలో నైనా నేను ఇచ్చిన సమాచారం అబద్ధం / అసత్యం అని తేలితే, ఈ పథకం ద్వారా నాకు లభించిన ప్రయోజనాలు వెనక్కుతీసుకుంటారని, నాపైన తగిన విధంగా చట్టపరమైన చర్య తీసుకుంటారని నాకు తెలుసును దీనికి నేను అంగీకరిస్తున్నాను

తేదీ:

స్థలం:

సంతకం:

## ఫ్లాట్ / ఇల్లుకొనడం / గృహనిర్మాణం / గృహవిస్తరణ(నవీకరణ),హోమ్ లోన్ పథకం క్రింద

## సమర్పించవలసిన పత్రాలు

| | ఇచ్చిన పత్రాలకు ఎదురుగా టిక్(✓) పెట్టండి |
|---|---|
| I | పూర్తిచేసిన దరఖాస్తు |
| ii | స్వయం ప్రకటన – ఇడబ్ల్యుఎస్ / ఎల్ఐజి ఆదాయధ్రువ పత్రం |
| iii | పన్నువిధించే పరిమితి కన్న తక్కువగా ఆదాయం ఉంటే, స్వయం ధ్రువీకృత ఆదాయ ధ్రువపత్రం (అఫిడవిట్) |
| iv | విశిష్ట గుర్తింపు<br>పాన్ కార్డు / ఆధార్ నెం / ఓటరుకార్డు / డ్రైవింగ్ లైసెన్సు / ఎంఎన్ఆర్ఇజిఏ నెం / ఇతర నెంబరు ఏదైనా లేదా లబ్ధిదారు సొంత జిల్లా రెవిన్యూ అధికారి నుంచి ఇంటియజమానిగా ధ్రువీకరిస్తూ ధ్రువపత్రం మొ॥నవి |
| V | జాతీయత గుర్తింపు రుజువు |
| vi | వర్గం (కేటగిరీ) రుజువు(ఎస్సి / ఎస్టి / ఒబిసి / మైనారిటీ మొ॥నవి |
| vii | చిరునామా రుజువు |
| viii | ఆదాయరుజువు – వేతనపత్రం అసలుది / వేతనధ్రువపత్రం / ఇతర ఆదాయం |
| ix | ఇటీవలి ఐ.టి.రిటర్న్ / ఐ.టి. ఎస్సెస్మెంట్ ఆర్డర్ / వర్తిస్తే ఫారం నెం. 16 |
| X | బ్యాంకు ఖాతాల స్టేట్మెంట్లు – గత ఆరునెలలవి. |
| xi | వ్యాపారమేమిటో తెలిపే సంక్షిప్తపత్రం / స్వయం నిర్మిత ఆర్థిక వివరాలు సంతకంతో / స్వయం ఉపాధి ఉంటే వ్యాపార లైసెన్సు |
| xii | అంతకు ముందు మూల్యాంకన చేయించని పక్షంలో అనుమతించిన మూల్యాంకనదారు నుంచి మూల్యంకన ధ్రువపత్రం |
| xiii | అనుమతించిన నిర్మాణ ప్రణాళిక |
| xiv | ఆర్కిటెక్టు / ఇంజనీరు అంచనా వేసిన నిర్మాణ ఖర్చు / మరమ్మత్తుల ఖర్చు / బాగు చేయడానికి / విస్తరణకు అయ్యే ఖర్చు ధ్రువపత్రం |
| XV | ఫ్లాట్ / ఇల్లు కొంటున్నట్లయితే దాని మిగిలిన జీవిత కాలం, గట్టిదనం గురించి ఆర్కిటెక్టు ధ్రువపత్రం |
| xvi | నిర్మాణదారు / డెవలపర్తో నిర్మాణ ఒప్పందం |
| xvii | హౌసింగ్ సొసైటీ / ఆమోదిత సంస్థ నుంచి ఎన్ఓసి(NOC) – అధీకృత అధికారి ఇచ్చినది. |
| xviii | అధీకృత ప్రాంతంలోనే నిర్మాణం జరిగిందని, అనుమతించిన ప్రణాళిక / భవన నిర్మాణ చట్టాల ప్రకారం జరిగిందని, ఫ్లాట్ / ఇల్లు / ఫ్లాట్ను నివాసం కోసం కొన్నామని తీసుకున్న రుణాన్ని దానికోసమే ఉపయోగించామని అఫిడవిట్–కం–అండర్టేకింగ్ |
| xix | నిర్మాణదారు / అమ్మకం దారుకి ముందుగా చెల్లించిన మొత్తానికి రశీదు(ఉంటే) |
| XX | లబ్ధిదారు నుంచి అతడు / ఆమె లేదా ఆ కుటుంబంలో సభ్యులకు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనూ పక్కాగృహం (అన్ని వాతావరణాల్లో నివసించే గృహం) లేదని అఫిడవిట్ |
| xxi | ఆస్తి కేటాయించిన లేఖ (నిర్మాణదారు / హౌసింగు బోర్డులు మొ॥ వాటి నుంచి ఆస్తి కొన్న సందర్భంలో) / లేదా సేల్ అగ్రిమెంటు (మరొకరి నుంచి ఆస్తి కొన్నపుడు), టైటిల్ డీడ్స్ / లీజు డీడ్ / అంతకు ముందే ఉన్న ఆస్తి అయితే మ్యుటేషన్, దాన్నివిస్తరించటానికి. |

**దరఖాస్తు అందినట్లుగా దరఖాస్తు దారుకి ఇచ్చే రశీదు**

శ్రీ / శ్రీమతి_______________నుంచి గృహరుణ దరఖాస్తును

పైన టిక్ పెట్టిన పత్రాల నకళ్ళను స్వీకరించామని తెలియజేస్తున్నాను

స్థలం: ముద్ర

తేదీ: సంతకం